ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.07.2025 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. పెహల్గామ్ ఉగ్ర దాడికి గట్టి ప్రతిస్పందనగా మన దేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో ఈరోజు ప్రత్యేక చర్చ చేపట్టారు.
2. తనపై జరిగిన జ్యుడిషియల్ విచారణను సవాల్ చేస్తూ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు వాదనలు వినడం ప్రారంభించింది.
3. శ్రీనగర్ లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ లో ముగ్గురు తీవ్రవాదులు హతమైనట్టు రక్షణశాఖ అధికారులు తెలిపారు.
4. జార్జియాలోని బటుమిలో జరిగిన ఫిడే మహిళల ప్రపంచ చదరంగ టోర్నమెంట్ ఫైనల్ లో గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్ ముఖ్ - కోనేరు హంపిపై విజయం సాధించారు.

LS-SINDOOR

పెహల్గావ్ ఉగ్ర దాడికి గట్టి ప్రతిస్పందనగా మన దేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో ఈరోజు ప్రత్యేక చర్చ చేపట్టారు. రక్షణ మంత్రి రాజనాధ్ సింగ్ చర్చను ప్రారంభిస్తూ... ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, మన దేశ సార్వభౌమాధికార బలమైన, విజయవంతమైన ప్రదర్శనని అన్నారు. ప్రజల పట్ల, మన దేశ తీవ్రవాద వ్యతిరేక విధానం పట్ల - ప్రభుత్వానికి గల బాధ్యతకు ఒక తార్కాణమన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశ సాయుధ బలగాలు ఖచ్చితత్వంతో తొమ్మిది పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయని, ఈ దాడిలో వందమందికి పైగా ఉగ్రవాదులు, వారి శిక్షకులు, లష్కరే తయిబా, హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థల అనుచరులు హతమయ్యారని రాజ్ నాధ్ సింగ్ తెలిపారు.

NSD

RS

ఇలా ఉండగా, రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య సభ రేపటికి వాయిదా పడింది. అంతకుముందు మధ్యాహ్నం రెండు గంటలకు సభ తిరిగి సమావేశమైనప్పుడు, సభాధ్యక్షులు భువనేశ్వర్ కలీట 2025 సముద్రమార్గంలో వస్తు రవాణా బిల్లును చేపట్టడానికి ప్రయత్నించగా, ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలిపారు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు.

NSD

SC JUSTICE VERMA

న్యాయమూర్తి యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటీషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు వాదనలు వినడం ప్రారంభించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన యశ్వంత్ వర్మ తనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణను సవాల్ చేస్తూ ఈ పిటీషన్ ను దాఖలు చేశారు. ఢిల్లీలోని తన

అధికారిక నివాసంలో సగం కాలిపోయిన కరెన్సీ నోట్లు బయటపడ్డాక తన ప్రవర్తనను ఆక్షేపిస్తూ, ఈ విచారణలో దోషిగా నిర్ధారించినందుకు ఆయన పిటీషన్ వేశారు. ఈ కేసుపై వాదనను విన్న సుప్రీంకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

NSD

LS-PM POSHAN

ప్రధానమంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ పథకం కింద దేశ వ్యాప్తంగా 11 కోట్ల మంది పిల్లలకు ప్రభుత్వం తాజా, పౌష్టికాహారం అందిస్తోంది. విద్యా శాఖ సహాయమంత్రి జయంత్ చౌదరి లోక్ సభలో లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం – ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో బాలవాటిక, ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలియజేశారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పది లక్షల 35 వేలకు పైగా పాఠశాలల్లోని దాదాపు 11 కోట్ల మంది విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనాలు లభిస్తున్నాయని కూడా మంత్రి చెప్పారు.

ఎన్.ఎస్.డి.

SBI

ఆర్థిక సమ్మిళిత పథకాలు పూర్తిగా సఫలీకృతమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 30 శాతానికి పైగా గ్రామ పంచాయితీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదల కోసం ఉద్దేశించిన పిఎమ్ జన్ ధన్ యోజన, పిఎమ్ సురక్షా యోజన, పిఎమ్ జీవనజ్యోతి బీమా, అటల్ పింఛన్ యోజన మొదలైన పథకాల ప్రచారం సెప్టెంబర్ చివరి వరకు కొనసాగుతుంది. హైదరాబాద్ లో ఈరోజు మీడియా సమావేశంలో ఎస్.బి.ఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, పిఐబి ఏడిజి శృతి పాటిల్ తో కలిసి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. 12 వేల 708 గ్రామాలకు గాను, 4,400 గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

(సౌండ్ బైట్ రాధాకృష్ణ)

MSL

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

J&K - ENCOUNTER

శ్రీనగర్ లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ లో ముగ్గురు తీవ్రవాదులు హతమైనట్టు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఆపరేషన్ మహదేవ్ లో భాగంగా శ్రీనగర్ లోని హర్వాన్ పరిధిలోని లిద్వాస్ ప్రాంతంలో సోదాలు చేపట్టిన రక్షక దళాలు వీరిని ఎన్ కౌంటర్ చేశాయి. చనిపోయిన ఈ ముగ్గురు తీవ్రవాదులు గత ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో 26 మంది పౌరులపై దాడి చేసి చంపిన ఘటనలో పాల్గొన్నారన్న విషయాన్ని రక్షణ వర్గాలు ధృవీకరించలేదు.

ఎన్.ఎస్.డి.

IMD-WEATHER

రాజస్తాన్ లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రాగల రెండు, మూడు రోజుల్లో కోస్తా కర్నాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, బీహార్, పశ్చిమ రాజస్తాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్, ఝార్ఖండ్, ఒడిషా, తెలంగాణాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, మాహె, లక్షద్వీప్, ఒడిషా, తమిళనాడు, పుదుచ్చేరి, కారెకల్ లో బలమైన ఈదురు గాలులు వీస్తాయని ఐఎమ్.డి తెలిపింది.

ఎన్.ఎస్.డి.

CHESS

జార్జియాలోని బటుమిలో జరిగిన ఫిడే మహిళల ప్రపంచ చదరంగ టోర్నమెంట్ ఫైనల్ లో భారత మేటి చదరంగ క్రీడాకారిణి గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్ ముఖ్ - మన దేశానికి చెందిన కోనేరు హంపిపై విజయం సాధించారు. ఫిడే మహిళల ప్రపంచ చదరంగ టోర్నమెంట్ ఫైనల్ లో గెలుపొందిన దివ్య దేశ్ ముఖ్ కు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోది అభినందనలు తెలియజేశారు.

NSD

VENKAIAH NAIDU

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈరోజు తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడుతూ... భక్తులు సమర్పించే కానుకలను భక్తుల సౌకర్యాలతో పాటు మతపరమైన, ఆధ్యాత్మికమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ప్రభుత్వం విద్యపై తిరుమల తిరుపతి దేవస్థానం వంటి మతసంస్థలు ఆధ్యాత్మిక సౌకర్యాలపై దృష్టి పెడుతూ, ప్రతి గ్రామంలో గుడి, బడి ఉండాలని అన్నారు. విఐపిలు సంవత్సరానికి ఒకసారి స్వామివారి దర్శనానికి వస్తే బాగుంటుందని, ఇందువల్ల సామాన్య భక్తులకు ఎంతో సౌలభ్యంగా వుంటుందని అన్నారు.

DESK

LS-ELEPHANT DEATH

గడిచిన ఐదేళ్లలో వివిధ రాష్ట్రాల్లో రైళ్లు ఢీకొని మొత్తం 81 ఏనుగులు మరణించాయని కేంద్ర పర్యావరణ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఈరోజు లోక్ సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ – రైల్వే మంత్రిత్వ శాఖతో పలు దఫాలు అంతర్ మంత్రిత్వ సమావేశాలు జరిపి, రైలు పట్టాలపై ఏనుగుల

మరణాలను నియంత్రించేందుకు వివిధ చర్యలు తీసుకున్నట్టు కూడా తెలియజేశారు. సెన్సార్ల సహాయంతో ఏనుగుల కదలికలను గమనించి, 14 రాష్ట్రాల్లో 77 రైల్వే ట్రాకులపై అండర్ పాస్ లు, ర్యాంప్ లు, ఫెన్సింగ్ లు నిర్మించినట్టు చెప్పారు.

ఎన్.ఎస్.డి.

COVID VACCINE

కోవిడ్ 19 మహమ్మారి వెనుక ఉన్న సార్స్ కోవ్ వైరస్ వల్ల 25 లక్షలకు పైగా మరణాలను వ్యాక్సిన్ ల ద్వారా నివారించగలిగామని ఒక కొత్త అధ్యయనంలో వెల్లడైంది. ఇటలీలోని క్యాథలిక్ యూనివర్సిటీ ఆఫ్ sacred హార్ట్ పరిశోధకులు జరిపిన ఈ అధ్యయనం ప్రకారం ప్రతి 5400 వ్యాక్సిన్ డోసులకు గాను ఒక కోవిడ్ సంబంధిత మరణాన్ని నివారించగలిగినట్టు వెల్లడైంది. 82% మందిలో వైరస్ కంటే ముందే వ్యాక్సిన్ తీసుకున్న వారు ఉన్నారని, అదనంగా ఓమిక్రాన్ వైరస్ సమయంలో 57% మరణాలను నివారించగలిగామని, నివారించిన మరణాల్లో 90% 60 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు కలవారేనని ఈ అధ్యయనంలో వెల్లడించారు.

NSD

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**LS - SINDOOR:** The Lok Sabha has taken up special discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam. Initiating the discussion in the lower house, Defence Minister Rajnath Singh said, Operation Sindoor was not merely a military action but an effective and decisive demonstration of India's sovereignty, its identity and government's responsibility towards the citizens and its policy against terrorism. Singh said, launched, Operation Sindoor was a well-coordinated strike carried out by the country's Armed Forces hitting nine terrorist infrastructure with precision. The Minister

highlighted that in the strike more than hundred terrorists, their trainers and handlers were killed in which most of them were linked to terrorist organisations such as Jaish-e-Mohammed, Lashkar-e-Taiba, and Hizbul Mujahideen. **NSD 12**

**RS:** Meanwhile the Rajya Sabha was adjourned for the day following opposition's uproar on various issues. Earlier, when the Upper House met at 2:00 PM after the second adjournment, presiding officer Bhubaneswar Kalita tried to take up the Carriage of Goods by Sea Bill, 2025 for consideration and passing but the opposition continued with their protest. Amid din the Chair adjourned the House for the day. **NSD 5**

**CHESS**: Divya Deshmukh became the fourth Indian woman to earn the title of Grandmaster with her victory at the FIDE Women's World Cup 2025 today. Divya secured the title after her victory over fellow Indian Koneru Humpy in the final of the FIDE Women's World Cup in Batumi in Georgia.NSD 4

**SC JUSTICE VERMA :**The Supreme Court today began hearing a petition filed by Justice Yashwant Varma of the Allahabad High Court. Justice Varma is challenging the findings of an in-house judicial inquiry that found him guilty of misconduct after half-burnt currency notes were discovered at his official residence in Delhi. After hearing initial arguments, the Bench adjourned the case. The hearing will now resume on Wednesday. A bench comprising Justices Dipankar Datta and A.G. Masih posed sharp questions over the petition's framing and the conduct of the judge. The petition seeks to invalidate the internal panel's findings and the subsequent recommendation for Justice Varma's removal by then Chief Justice of India Sanjiv Khanna. NSD 10

**SBI :** An Intense campaign has been held in over 30 percent Gram Panchayats in the State so far, for the saturation of Financial Inclusion Schemes. The campaign will continue till the end of September for promoting saturation of the Financial Inclusion schemes, like PM Jan Dhan Yojana, PM Suraksha Bima Yojana, PM Jeevan Jyoti Bima Yojana and Atal Pension Yojana, especially for the poor. Addressing the media conference in Hyderabad today, SBI Chief General Manager Radhakrishnan along with PIB ADG Shruti Patil, informed this. He said the awareness

campaigns have been held at 4,400 gram panchayats out of the total over 12 thousand 708. (Soundbyte- Radhakrishnan)—MSL 9

**VENKAIAH NAIDU:** Former Vice President Venkaiah Naidu visited the Tirumala temple today and offered prayers to Lord Venkateswara. Naidu was received by Tirumala Tirupati Devasthanams (TTD) officials at the temple entrance. Later, speaking to the media, Naidu stressed that offerings made by devotees should be used solely for religious and spiritual purposes, including the improving the facilities for pilgrims. He proposed that every village should have both a school and a temple—reflecting a balanced focus on education by the government and on spiritual infrastructure by religious bodies like the Tirumala Tirupati Devasthanams (TTD). Naidu also urged VIPs to limit their temple visits to once a year, allowing greater access for ordinary devotees. DESK 10

LS-PM POSHAN

Government is providing hot and nutritious meals to about 11 crore children across the country under the Pradhan Mantri Poshan Shakti Nirman (PM POSHAN) Scheme. In a written reply in Lok Sabha, Minister of State for Education Jayant Chaudhary said the scheme is one of the Centrally Sponsored Scheme implemented in partnership with the States and UTs to all children studying in Bal Vatika and classes 1 to 8 of government and government-aided schools. He said, the Scheme covers about 11 crore children in more than 10.35 lakh schools in all the States and Union Territories. Mr Chaudhary said, under the scheme, the central government provides 100 per cent assistance for cost of foodgrains, transportation cost and cost of Management Monitoring and Evolution. He said, during 2024-25, foodgrains to the tune of 26 lakh metric tonnes at an approximate cost of nine thousand crore rupees have been supplied by the Central Government through Food Corporation of India.

J&K - ENCOUNTER

The Army in a latest post on its X handle said that under Operation Mahadev, three terrorists have been neutralized in an encounter in Lidwas area of Harwan, Srinagar today.

The Army said the operation in the area is still going on and searches are underway.

IGP Kashmir told Akashvani News Srinagar, that the identity of the deceased terrorists, is being ascertained.

The post doesn’t mention their involvement in the Baisaran Village in Pahalgam attack killing 26 civilians on 22nd of April, 2025.

**LS-ELEPHANT DEATH**

Union Minister of State for Environment, Kirti Vardhan Singh has said that a total of 81 elephant casualties due to train collisions were reported by various states in the last five years. Mr. Singh gave this information today, in response to a written reply in the Lok Sabha. He also informed that the Environment, Forest and Climate Change Ministry, in coordination with the Ministry of Railways, has taken several measures to prevent elephant deaths on railway tracks including conducting inter-ministerial meetings. The Minister said that speed restrictions in elephant habitats, pilot projects like seismic sensor-based elephant detection, construction of underpasses, ramps, fencing, have been undertaken at various locations. Mr. Singh said that based on the intensity of wildlife movement, 77 railway stretches covering around two thousand kilometres across 14 States have been prioritized for mitigation along with site-specific interventions.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over East Rajasthan today. Places over Coastal Karnataka, Gujarat, Uttarakhand, Bihar, West Rajasthan, Sub-Himalayan West Bengal, Sikkim, West Uttar Pradesh and north-eastern states are also expected to witness heavy rainfall during the next 2-3 days. The Weather Department further predicted thunderstorms with lightning today over parts of Andaman and Nicobar Islands, Bihar, Gangetic West Bengal, Jammu and Kashmir, Jharkhand, Odisha and Telangana. IMD said that strong surface winds are very likely to prevail today over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, Lakshadweep, Odisha, Tamil Nadu, Puducherry and  Karaikal.